www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా..
సోమవారం
20-04-2026
RNI No:TGTEL/25/A1676
సంపుటి : 01 | సంచిక : 278| పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




## ఆ ఇద్దరి పేర్లు ఆమోదించాలి

- గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ
- ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని కోరిన సీఎం
- విద్యారంగానికి సంబంధించిన అంశాలపై చర్చ..
- డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రమాణ పత్రాలు తీసుకోవాలి
- విద్యార్థులతో సామూహిక ప్రమాణాలు చేయించాలి:శివప్రతాప్ శుక్లా
- తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- మీ సూచనలు తప్పకుండా అమలు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి

2లో



## టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

### అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా శిక్ష అనుభవిస్తుంది



మే4తర్వాత ఎవరినీ వదిలిపెట్టబోమని ప్రధానిమోడీ కీలక వ్యాఖ్యలు చేశారు.ఆదివారం పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అయన.. బిష్ణుపూర్ మాఫియా, టీఎంసీ సిండికేట్ ఆటలు ఇక సాగవని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. వారంతా ఈ నెల 29 లోగా పోలీస్‌స్టేషన్‌లోలొంగిపోవాలని హెచ్చరించారు.పురూలియాలో మాట్లాడిన ప్రధాని...రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందని, ఆదివాసీలభూములనుసిండికేట్లు ఆక్రమించుకున్నాయని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు.

- టీఎంసీకి మహిళా సాధికారత, నారీమణులకు రిజర్వేషన్లువద్దు
- చొరబాటుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రతి చట్టాన్ని, ప్రతి నియమాన్ని టీఎంసీ ఉల్లంఘిస్తోంది
- గిరిజన వర్గాల సమస్యల పట్ల ఉదాసీనంగా వ్యహరిస్తోంది
- మండీలు, కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాల నియంత్రణ, వ్యవసాయమౌలిక సదుపాయాలు సిండికేట్ల గుప్పిట్లో ఉన్నాయి
- బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేశాక సిండికేట్‌ను కూకటివేళ్లతో పెకిలించివేస్తాం
- వారంతా ఈ నెల 29 లోగా పోలీస్ స్టేషన్‌లో లొంగిపోవాలి.. మే 4 తర్వాత ఎవరినీ వదిలేది లేదు
- టీఎంసీ భయయుగం ముగియబోతోంది..బీజేపీ విశ్వాసయుగం ప్రారంభం కాబోతోంది
- పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

2లో

## జనగణనలో ఆదివాసీ మతం కాలమ్ పెట్టాలి

వారి భాష 'కోయతూర్' ను భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్ చేర్చాలి

ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం పాటు పడుతాం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

2లో



## కేంద్రం ప్రకటనలకే పరిమితం

వాస్తవ కొనుగోళ్ల విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది

మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి ముందుకురావాలి

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2లో



## బాణసంచా పరిశ్రమలో పేలుడు

## 23 మంది మృతి..

పేలుడు తీవ్రతకు కంపించిన పరిసరాలు

భయాందోళనతో పరుగులు తీసిన సమీప ప్రజలు

ఈ ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి

2లో

తమిళనాడులోని ఓ ప్రైవేటు బాణసంచా కర్మాగారంలో ఘోర ప్రమాదం సంభవించింది. విరుద్ నగర్ సమీపంలోని కట్టనార్‌పట్టిలో ఉన్న ఓ బాణసంచా తయారీ పరిశ్రమలో ఆదివారం మధ్యాహ్న సమయంలో ఫ్యాక్టరీలో భారీ పేలుడు జరగడంతో 23 మంది మరణించగా,పలువురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. బాణాసంచా పేలుడు ధాటికి కలిగిన ప్రకంపనలు 10 కి.మీ దూరం వరకు విస్తరించాయని స్థానికులు చెబుతున్నారు.అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రస్తుతం సహాయక చర్యలు చేపట్టారు.

## అబద్ధాల పునాదులపైనే రేవంత్ సీఎం అయ్యారు

### బండి సంజయ్



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలోవిమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి అబద్ధాల పునాదులపై ముఖ్యమంత్రి అయ్యారని, అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటివరకు ప్రజలను, ముఖ్యంగా మహిళలను (మిగతావార్త 2లో)




